ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. లక్ష్మీనారాయణ పుట్టిన రోజు వేడుకలు గోషామహల్ యూనియన్ కార్యాలయంలో సోమవారం నిర్వహించారు. ఆనంతరం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో యూనియన్ నేతలు రైతు బంధు సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి, చైర్మన్ నారాయణను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు సి. రాజు, దేవేందర్, ఉదయ్, ప్రేమ్ కుమార్, శంకర్, బాలకిషన్, కొమురయ్య పాల్గొన్నారు. - సిటీబ్యూరో, అక్టోబరు 2 (నమస్తే తెలంగాణ)

ప్రోత్సహించడం అభినందనీయం

బొగ్గారం బ్రహ్మానందంను సన్మానిస్తున్న కళాకారులు

రవీంద్రభారతి,అక్టోబర్ 2 : మురళీమోహన్ మ్యూజికల్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయం అని ఉభయ తెలుగు రాష్ట్రాల విశ్వజనని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు బొగ్గారపు బ్రహ్మానందం అన్నారు. రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో జరిగిన అసోసియేషన్ ద్వితీయ వార్షికోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కవులు, కళాకారులు, గాయకులను ప్రోత్సహిస్తున్న అసోసియేషన్ భవిష్యత్‌లో మరింత మంది కళాకారులు, గాయకులను పరిచయం చేయాలని ఆకాంక్షించారు. మరో ముఖ్యఅతిథి మా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సినీ నటుడు కిరణ్ మాట్లాడుతూ.. ఫౌండేషన్ వారు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు విశేష స్పందన లభిస్తుందన్నారు. కార్యక్రమంలో సత్యం సంగీత ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు ఓంకార్ రాజు, మురళీమోహన్ కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ అధ్యక్షుడు సుగ్గల శేఖర్, కార్యదర్శి మురళీమోహన్, జి.శ్రీనివాస్‌రెడ్డి, బొగ్గారం బ్రహ్మానందంను సన్మానించారు.

పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

చీరుపుతో శుభ్ర పరుస్తున్న సూపరింటెండెంట్ నాగేందర్

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 2 : పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడంతో వ్యాధులు దరిచేరవని ఉస్మానియా దవాఖాన సూపరింటెండెంట్ బి.నాగేందర్ అన్నారు. సోమవారం దవాఖాన ఆవరణలోని ఓపీ బ్లాక్, కులీ కుతుబ్‌షా భవనం, జీహెచ్ఎంసీ కాంప్లెక్స్ ప్రాంతాల్లో స్వచ్ఛ తాహి సేవా క్యాంపెయిన్ నిర్వహించారు.సూపరింటెండెంట్ , ఆర్ఎంవో-1 డాక్టర్ శేషాద్రి, ఆర్ఎంవోలు డాక్టర్ సాయిశోభ, డాక్టర్ బండారి శ్రీనివాసులు, డాక్టర్ ఎండీ రఫీతో కలిసి చీపురుతో ఊడ్చి పరిసరాలను పరిశుభ్ర పరిచారు. కార్యక్రమంలో శ్రీనివాసులు, ఆర్ఎంవోలు డాక్టర్ సిద్దిఖీ, డాక్టర్ మాధురి, డాక్టర్ విజయ్‌కుమార్, బీఎంఎస్ యూనియన్ అధ్యక్షుడు గొల్లపల్లి అనిల్‌కుమార్, రవి, మల్లేశ్, గోపాల్, జీపీ కృష్ణ, నరేందర్, ప్రేమ్, నరేశ్‌తో పాటు వైద్యులు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌లోని రింగ్‌రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీకార హాస్పిటల్‌ను ఎమ్మెల్యే కౌసర్ మొహినుద్దీన్ సోమవారం ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీ ఉజ్జమాసిద్ధిఖీతో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో దవాఖాన డాక్టర్లు పాల్గొన్నారు.

- మెహిదీపట్నం, అక్టోబర్ 2

1327 మందికి డబుల్ బెడ్ రూం ఇండ్లు

డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు పట్టాలను పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్, నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్

నిజాం కళాశాల మైదానంలో డబుల్ బెడ్ రూం లబ్ధిదారులతో గోషామహల్ మాజీ కార్పొరేటర్ ముఖేశ్ సింగ్

అబిడ్స్, అక్టోబర్ 2 : గోషామహల్ నియోజకవర్గానికి చెందిన డబుల్‌బెడ్‌రూం లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను అందజేసేందుకు గాను కొల్లూరుకు తరలించారు. మూడో విడుతలో భాగంగా 1327 మంది లబ్ధిదారులను లాటరీ ద్వారా ఎంపిక చేయగా సోమవారం వారికి పట్టాలను పంపిణీ చేశారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మొత్తం 53 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేసి నిజాం కళాశాల మైదానం నుంచి కొల్లూరుకు తరలించారు. పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా పట్టాలను అందజేశారు.

నిజాం కళాశాల మైదానం నుంచి..

లబ్ధిదారులను నిజాం కళాశాల మైదానం నుంచి కొల్లూరుకు తరలించారు. ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసి వారి కుటుంబ సభ్యులను బస్సుల్లో ఇండ్ల సముదాయ స్థలానికి తరలించారు. ఉదయం ఆరున్నర గంటలకు మొత్తం 53 బస్సుల్లో లబ్ధిదారులను తరలించారు. నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి నందకిశోర్ వ్యాస్ బిలాల్ బస్సులో అందరూ లబ్ధిదారులతో మాట్లాడి అక్కడికి తరలివెళ్లేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో నగర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్, మంగళ్‌హాట్ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులలో సంతోషం..

అత్యధికంగా అద్దె ఇండ్లల్లో నివాసం ఉండే వారికి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రత్యేకంగా డబుల్ బెడ్ రూం ఇండ్లను కేటాయించడంతో తమకు

లబ్ధిదారులతో నందకిశోర్ వ్యాస్ బిలాల్

అద్దె భారం తగ్గడమే కాకుండా సొంత ఇంట్లో నివాస ఉంటున్న తృప్తి మిగులుతుందని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. ఎప్పుడో దరఖాస్తు చేసుకున్న తమకు లాటరీ పద్ధతిలో ఎంపిక చేసి ఇండ్లను కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ దయతో తమ సొంతింటి కల నెరవేరిందన్నారు.

మహాత్ముడికి ఘన నివాళి



ఆసిఫ్‌నగర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

అబిడ్స్, అక్టోబర్ 2 : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి కార్యక్రమాలను పాతనగరంలో ఘనంగా నిర్వహించారు. పురానాపూల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్వాన్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పురానాపూల్‌లోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద అన్నదానం చేశారు. అన్నదాన కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాడిశెట్టి సదానందం గుప్తా పాల్గొన్నారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి యాదగిరి గుప్తా, కోశాధికారి చిగుళ్లపల్లి గోవింద్ గుప్తా, న్యాయ సలహాదారులు గార్లపాటి రాజు గుప్తా, బాలరాజ్ గుప్తా, కె నాగేందర్ గుప్తా, కూర జయరాములు గుప్తా, నర్సింహులు గుప్తా, శ్రీనివాస్ గుప్తా,

పురానాపూల్‌లోని గాంధీ విగ్రహం వద్ద అన్నదానం చేస్తున్న ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి సదానందం గుప్తా

మ్యాడం గోవిందరాజు గుప్తా, గోపిశెట్టి రాజేశ్వర్ గుప్తా, రాము గుప్తా పాల్గొన్నారు. మంగళ్‌హాట్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్ పురానాపూల్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆసిఫ్‌నగర్‌లో గాంధీ విగ్రహానికి దిడ్డి పెంటయ్య పూలమాల వేసి నివాళులర్పించారు.

పురానాపూల్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంగళ్‌హాట్ మాజీ కార్పొరేటర్ పరమేశ్వరిసింగ్

పురానాపూల్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆర్‌వీ మహేందర్‌కుమార్

సీతారాంబాగ్‌లో ఉచిత వైద్య శిబిరం

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్ సీతారాంబాగ్‌లో ఉన్న డాక్టర్ ఈశ్వర్ చంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆస్పత్రిలో సోమవారం మెగా వైద్య శిబిరం సేవాభారతి, లయన్స్ క్లబ్ ఆఫ్ హైద్రాబాద్ గ్రీన్ ల్యాండ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 800 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు.అంతే కాకుండా 950 మందికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.బీడీఎల్,కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో జరిగిన ఈ వైద్య శిబిరంలో సేవా భారతి రాష్ట్ర సంఘటన మంత్రి వాసు,లైన్స్ క్లబ్ ప్రతినిధి విద్యాభూషణ్,డాక్టర్ గీతల విజేందర్,30 మంది వైద్యులు పాల్గొన్నారు. - మెహిదీపట్నం, అక్టోబర్ 2